మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :234 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 23-01-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ‘శీష్ మహల్’
## ఆప్ మోసాలకు నిలువుటద్దం: మోదీ



న్యూఢిల్లీ: ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఆప్ ఆద్మీ పార్టీ రోజుకో హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ తన కోసం కోట్లు వెచ్చించి ‘శీష్ మహల్’ నిర్మించుకుకున్నారని, ఆప్ మోసాలు, నయవంచనకు ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీ కార్యకర్తలతో ‘ఆన్‌లైన్’ ముఖాముఖీలో మోదీ బుధవారంనాడు మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదని ఓటర్లు కోపంతో ఉన్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి 50 శాతం ఓట్లతో బీజేపీ విజయం సాధించేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. ‘ఆప్’ విపత్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలో చాలా చోట్ల ఓడిపోతున్నామని గ్రహించినందువల్లే ఆప్ రోజుకో వాగ్దానం చేస్తోందని, పూర్వాంచల్ ప్రజలను ఢిల్లీ నుంచి పంపించేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆప్, కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల గత 25 ఏళ్లుగా ఢిల్లీ ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఆప్‌ను సాగనంపడటం వల్ల అభివృద్ధి భారతంలో అభివృద్ధి చెందిన ఢిల్లీ కలను సాకారం చేసేందుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు.

## హైదరాబాద్‌లో కొత్తగా HCL టెక్ సెంటర్ ఏర్పాటు.
## త్వరలోనే 5 వేల ఐటీ జాబ్స్!



హైదరాబాద్, జనవరి 22: ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్ లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, హెచ్?సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సివిజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్?సీఎల్ గ్లోబల్ నెట్? వర్క్? సెంటర్? గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్?సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్?సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలని హెచ్?సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్?సీఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అందిస్తోంది. కొత్త కేంద్రంతో హైదరాబాద్ లో హెచ్?సీఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనుంది.

## రేషన్ కార్డులపై మంత్రి సీతక్క
## కీలక కామెంట్స్




హైదరాబాద్, జనవరి 22: కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు నిన్నటి (మంగళవారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే గ్రామసభల్లో లబ్దిదారులు ఆందోళనకు దిగారంటూ వస్తున్న వార్తలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. నిన్న మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని.. కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారన్నారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగింది.. అది కూడా టీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందన్నారు.

## అందరికీ ఇస్తాం.. కంగారు పడొద్దు:



కరీంనగర్: అర్హులందరికీ ఎవ్వరూ ఆందోళన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేదలందరికీ కార్డులు ఆరోపించినట్లు ఎవ్వరూ చెప్పారు. కరీంనగర్ జిల్లా గ్రామసభలో ఉత్తమ్ సందర్భంగా ప్రజాపాలన రేషన్ కార్డులుఇస్తామని, చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఇస్తామని, ప్రతిపక్షాలు భయపడొద్దని మంత్రి మానకొండూరు కుమార్ పాల్గొన్నారు. ఈ దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున అప్లికేషన్లు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్లకు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి.

## మా జోలికి వస్తే
## కబడ్దార్...



యాదాద్రి, జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసిని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. “కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్” అంటూ హెచ్చరించా రు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేధావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని.. ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు.

## పట్టపగలు నడిరోడ్డుపై కత్తుల కోలాటం..

హనుమకొండలో దారుణం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో.. ప్రధాన రహదారిపై కత్తులు కోలాటం చేశాయి. ఓ ఆటో డ్రైవర్‌ను అందరు చూస్తుండగానే పట్టపగలే మరో ఆటో డ్రైవర్ కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హతమార్చాడు.. అంతా చూస్తుండగానే హతమార్చి అక్కడి నుండి పారిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ హత్య హన్మకొండలోని అదాలత్ సెంటర్‌లో జరిగింది. హైదరాబాద్ %-% హనుమకొండ ప్రధాన



రహదారిపై ఆటో డ్రైవర్‌ను ఆపిన మరో ఆటో డ్రైవర్ కత్తితో పొడిచి హతమార్చాడు.

2లో

## రేషన్ కార్డు దారులకు అలర్ట్..
## ఉచితంగా రేషన్ షాపుల్లో కోడి గుడ్లు?

హైదరాబాద్, జనవరి 22: తెలంగాణలోని రేషన్ కార్డు దారులకు అలర్ట్.. కోడిగుడ్డులోని పోషక విలువలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల్లో గుడ్లు కూడా పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్ఈసీపీసీ) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. సాధారణంగా రేషన్ షాపుల్లో పప్పులు, బియ్యం, నూనెలు వంటి నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు. అయితే గుడ్డులోని పోషకాల దృష్ట్యా రేషన్ ద్వారా వీటిని కూడా సప్లై చేయాలని ఎన్ఈసీపీసీ చెబుతోంది. ఈ క్రమంలో గుడ్డు ప్రాధాన్యతను, అందులోని పోషక విలువలను వివరిస్తూ కౌన్సిల్ రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను మంగళవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బాలస్వామి, పౌల్ట్రీ ఇండియా వ్యవస్థాపకుడు పొట్లూరి చక్రధర్‌రావు సంయుక్తంగా ఆవిష్కరించారు.

2లో

# పట్టపగలు నడిరోడ్డుపై కత్తుల కోలాటం..

అంతా చూస్తుండగానే విచక్షణారహితంగా కత్తితో ఛాతీలో పొడిచి హతమార్చాడు.. కత్తిపోట్లతో గాయపడ్డ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదంతా జరుగుతున్న అక్కడున్న స్థానికులు ఎవరు ముందుకు వచ్చి ఆపేంత ధైర్యం చేయలేకపోయారు. హత్య అనంతరం అదే కత్తితో అందరిని బెదిరిస్తూ.. దుండగుడు అక్కడి నుండి పారిపోయాడు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు మడికొండ ప్రాంతానికి చెందిన రాజ్ కుమార్ అనే ఆటోడ్రైవర్ గా గుర్తించారు. డెడ్ బాడీని ఎంజీఎం మార్చురీకి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే ఆర్థిక లావాదేవీలు ఇంతటి దారుణానికి కారణమా..? మరేదైనా కారణం ఉందా..? అనే కోరడంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కత్తితో పొడిచి పారిపోయిన నిందితుడి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

## మియాపూర్ బీకే ఎన్క్లేవ్ లో డ్రైనేజీ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ లోని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బీకే ఎన్క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతానని అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తిలలో డ్రైనేజీ మంజీరా మంచినీటి కొరత వంటి తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, ప్రతికాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకే ఎన్క్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లింగమూర్తి రాజు, స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు కట్టు పథకాలు నమ్మి మోసపోవద్దు - సిఐ రఘువీర్ రెడ్డి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జనవరి 22)** గొలుసుకట్టు పథకాలు నమ్మి మోసపోవద్దు అని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగారం సర్కిల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, సూర్యాపేట డియస్పి ఉత్తర్వ్యులతో నాగారం మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు చైన్ సిస్టమ్ పథకాలు, మల్టీ లెవెల్ మార్కెటి%శీ%గ్ కంపనిలలో చేరి ఆర్థికంగా మోసపోవద్దని, సూచించారు, ఒక్కరుగా చేరి మరలా ఒక్కొక్కరు ఇద్దరిని చేర్పించే చైన్ సిస్టమ్ పథకాలు చట్ట విరుద్ధం అని, ఇట్టి పథకాలలో మొదట చేరిన వారు లాభపడినట్లు అనిపించినా తరువాత చేరిన వారితో పాటు అందరూ మోసపోతారని, ఇట్టి వాటిని ప్రోత్సహించినవారు,అలాగే వాటిని నడిపిస్తున్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో చట్టపరమైన చర్యలకు బాద్యత వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో నాగారం ఎస్ఐ ఎమ్.ఐలయ్య , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా నిలుస్తున్న కలెక్టర్..

ఖమ్మం: జిల్లా కలెక్టర్ అంటేనే పెద్ద బాధ్యత. సమీక్షలు, సమావేశాలు అంటూ ఎప్పుడూ బిజీబిజీగా ఉంటుంటారు. ముఖ్యమంత్రితో చర్చలు, మంత్రులతో మీటింగులు, అధికారులతో సమావేశాలంటూ ఊపిరాడని పని ఉంటుంది. కుటుంబసభ్యులతో కలిసి గడిపే సమయం కూడా వారికి దొరకడం కష్టంగా మారుతుంటుంది. అయితే ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాత్రం కాస్త డిఫరెంట్‌గా కనిపిస్తున్నారు. ఖాన్ పేరు చెప్తేనే విద్యార్థుల ముఖాల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. కలెక్టర్ స్థాయిలో ఎప్పుడూ బిజీగా ఉన్నప్పటికీ సమయం కుదుర్చుకుని మరీ ఆయన చిన్నారులు, విద్యార్థులను కలుస్తున్నారు. వారికి సొంత అన్నలాగా అండగా నిలుస్తున్నారు. విద్యార్థులతో మాట్లాడి జీవితం నేర్పే పాఠాల గురించి దిశానిర్దేశం చేస్తున్నారు. జీవితంలో ఎదుర్కోవాల్సిన సవాళ్లపై కూలంకషంగా మాట్లాడుతున్నారు.

# రేషన్ కార్డు దారులకు అలర్ట్.. ఉచితంగా రేషన్ షాపుల్లో కోడి గుడ్లు?

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి 6 గుడ్లు, అంగన్‌వాడీల్లో గర్భిణులకు రోజుకు 2 గుడ్లు, పనికి ఆహార పథకంలో పనిచేస్తున్న వారికి నెలకు 30 గుడ్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఎన్ని గుడ్లు తిన్నా ఆరోగ్య సమస్యలు రావని, గుడ్డు సంపూర్ణ పౌష్టికాహారమని, కొలెస్ట్రాల్?పెరుగుతుందన్న అపోహను వీడాలన్నారు.?రేషన్ కార్డు ద్వారా ప్రజలకు కూడా నెలకు కనీసం 30 గుడ్లు అందిస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని చెప్పుకొచ్చారు. తగిన పోషకాలు వారికి అందుతాయని వివరించారు.

ఈక్విప్ మ్యాన్యుఫాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయసింగ్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ జోనల్ ఛైర్మన్ ఎశేఖర్‌రెడ్డితోపాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఎన్ఈసీసీ తాజా ప్రతిపాదనపై రేవంత్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు, అంగన్‌వాడీల్లో విద్యార్థులకు, గర్భిణులకు ప్రభుత్వం ఉచితంగా గుడ్లు అందిస్తుంది. ఒక వేళ సర్కార్ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తే రేషన్ కార్డు దారులకు కూడా ఉచితంగా ఇస్తారా? లేదా సబ్సిడీతో పంపిణీ చేస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

# జాతీయ స్థాయి ఒలంపియాడ్ క్యాట్ లెవెల్2 పరీక్ష ఫలితాల్లో బోడుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## విద్యార్థులను అభినందించిన,ఏజిఎం సయ్యద్ ఖాసిం అలీ,ప్రిన్సిపాల్ రాజేందర్

**మేడిపల్లి( నమస్తే హైదరాబాద్) :** జాతీయస్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ క్యాట్ లెవెల్2 పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల బోడుప్పల్ బ్రాంచ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేందర్ మాట్లాడుతూ. పరీక్షకు హాజరైన 42 మంది విద్యార్థులకు 42 మంది విద్యార్థులు ప్రతిభచాటారని అన్నారు. జాతీయ స్థాయి ఒలంపియాడ్ క్యాట్ లెవెల్2పరీక్ష ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులకు ?1000 క్యాష్ రివార్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ సాధించారని తెలిపారు. 21 మంది మెడల్ మెరిట్ సర్టిఫికెట్ సాధించారు 16 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించారనిఅన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఏజీఎం సయ్యద్ కాసిం అలీ,ప్రిన్సిపల్ రాజేందర్, విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ



కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రమేష్,అకాడమిక్ డేన్ దీపక్,సీ ఇంచార్జ్ నరేష్,ఒలంపియాడ్ ఇంచార్జ్ భవాని,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు...

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం : పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం కొండాపూర్ లోని కొత్తగూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగహన ర్యాలీలో కొండాపూర్ ఆర్టిఏ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్ ,ఎంఈఓ వెంకటయ్య లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి ర్యాలీని నిర్వహించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. ట్రాఫిక్ నియమాలు పాటించాలని పేర్కొన్నారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని.. మన ప్రాణాలతో పాటు... ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోగలమని సూచించారు. రహదారి భద్రతా నియమాలను పాటించాలి. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని,ప్రయాణంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, నర్సింహ సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి: పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజి పొంగి రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కాలనీలో పెరిగిన హొటళ్ల వల్ల డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. కాగా త్వరితగతిన డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేసి, మంచి నీటి సమస్యను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే ను కాలనీ వాసులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు ,కావాల్సిన మౌళిక సదుపాయాలు,వంటివి,పెండింగ్ లో ఉన్న పనులపై వివరణ,అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ కెవిఎస్ రాజు,డీఈ శ్రీదేవి, ఏఈ ప్రశాంత్ జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి ,మేనేజర్ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, టౌన్ ప్లానింగ్ చైన్మెన్ జావిద్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాజా, శ్రీనివాస్, హరికృష్ణ ,రవి, రాకేష్ మరియు హనుమాన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కిరణ్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ పహానిష్, జనరల్ సెక్రెటరీ భరత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, ట్రెజరర్ అనురాధ, ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, సతీష్ బాబు,రామ రావు, మోహన్ రాజు, పద్మాదేవి, విజయ నిర్మల నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసు.. పోలీసుల పురోగతి

హైదరాబాద్, జనవరి 22: అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో నిందితుల కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. నిందితులు ఎక్కడెక్కడకు వెళ్లారు అనే దానిపై పోలీసులు ఆరా తీశారు. పలు ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించారు. తిరుమలగిరి నుంచి ఆటోలో షామీర్‌పేట్ వరకు వెళ్లిన దుండగులు.. షామీర్‌పేట్ నుంచి గజ్వేల్ వరకు షేరింగ్ ఆటోలో వెళ్లారు. గజ్వేల్ నుంచి ఆదిలాబాద్ వరకు లారీలో ప్రయాణించినట్లు పోలీసులు గుర్తించారు. ఆపై ఆదిలాబాద్ నుంచి మధ్యప్రదేశ్ మీదుగా బీహార్‌కు వెళ్ళినట్లు అనుమానం వ్యక్తం చేశారు. అయితే దోపడీ, కాల్పులకు పాల్పడింది అమిత్, మనీష్‌లుగా ఇప్పటికే పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు బీదర్, హైదరాబాద్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఇప్పటికే బీహార్‌తో పాటు జార?ండ్‌కు చేరుకున్న హైదరాబాద్, బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు శ్రమిస్తున్నారు.

# ఫణిగిరి గ్రామ సభలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



**నాగారం, నమస్తే హైదరాబాద్: (జనవరి 22)** నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో వివిధ పథకాలపై అధికారులను ప్రజలు నిలదీశారు. ఈ మేరకు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలపై గ్రామ సభలో చదవడంపై గ్రామస్తులు అధికారులను ప్రశ్నించడం మొదలుపెట్టారు. అర్హులైన మా పేర్లు లేవని అనర్హులను ఎంపిక చేశారని అధికారులను నిలదీశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివిధ పథకాలలో పేర్లు లేని వారు మరల తిరిగి అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుంది అని స్పెషల్ ఆఫీసర్ తెలపడంతొ గ్రామస్తులు శాంతించారు. గ్రామసభ చివరి అంశంలో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. భారీ బందోబస్తు మధ్య చివరి ప్రసంగం చదివి అధికారి ముగించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. గ్రామ వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లో ఎస్ ఎం డబ్ల్యూ మిషన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ డంపింగ్ యార్డులో చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఐటీసీ సంస్థ సహకారంతో ప్రారంభమైన ఎస్ డబ్ల్యు ఎం (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ) మిషన్ ప్రారంభోత్సవం మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరీ (అనసూయ) సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,పెరుగుతున్న జనాభా మరియు పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అనుసరించాలి అని సూచించారు.ఇంటింటి నుండి వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, పునర్వినియోగం చేయగలిగే విధంగా వర్గీకరించడం అత్యవసరమని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు మరియు





తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పల మండల కేంద్రంలో గోపా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**దేవరుప్పల (నమస్తే హైదరాబాద్):** జనగామ జిల్లా గౌడ అఫీషియల్స్ %ౚ% ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను దేవరుప్పుల మండల గోపా అధ్యక్షులు తీగల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బసవ వెంకన్న గౌడ్, కోశాధికారి ఓడపల్లి కొమురయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి ఓడపల్లి అశోక్ గౌడ్,మొలుగూరి యాదగిరి గౌడ్,పులిపంపుల భాస్కర్ గౌడ్ ,పులిపంపుల సురేష్ గౌడ్, పులిపంపుల చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ త్రిలేశ్వరరావు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు రేషన్ కార్డుల మంజూరి రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేయు నిమిత్తం ప్రభుత్వ ఆదేశానుసారం పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో బుధవారం 3, 4, 8, 9, 13, 14, 18, 19, 23, 24 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించి సంక్షేమ పథకాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి వారికి సమాచారం అందించడమే కాకుండా, వారి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అదేవిదంగా 23.01.2025 గురువారం రోజున 5, 10, 15, 20, 25 %ౚ% 26వ డివిజన్లలో వార్డు సభలు నిర్వహిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ టి స్ వి ఎన్ త్రిల్లేశ్వర్ రావు తెలిపినారు. ఈ వార్డు సభలలో ప్రజలు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి పూర్తిగా అవగాహన పొంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .



# గలాటా భవన్‌గా మారిన గాంధీభవన్.. కొట్టుకున్న యూత్ కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ పార్టీ అంటేనే అపరిమిత స్వేచ్ఛ, వర్గపోరు, కార్యకర్తల కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్. జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా విమర్శలు కూడా ఆపార్టీలో సహజం. సీనియర్లు మాటల వరకే ఉంటే జూనియర్లు ఏకంగా దాడులకు దిగుతుంటారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మావేశం జరుగుతుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇరు వర్గాల యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్ములాటకు దిగారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పదవుల విషయంలో గాంధీభవన్ ముందే యూత్ కాంగ్రెస్ నేతలు కొట్టుకున్నారు. ఇరువర్గాల కొట్లాటతో గాంధీభవన్ రణరంగంగా మారింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా కార్తీక్‌ను ఇటీవలే అధిష్టానం నియమించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కార్తీక్ ప్రధాన అనుచరుడు. అతనికి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు భట్టి వర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు.

కార్తీక్ ఏడాది క్రితం వరకూ బీఆర్ఎస్‌లో ఉన్నారనీ.. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన వాళ్లకు పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. కార్తీక్ వయసు 37 సంవత్సరాలని యూత్ కాంగ్రెస్ పదవికి అనర్హులు అయినప్పటికీ పదవులు ఎలా కట్టబెట్టారని, తప్పుడు పత్రాలు సమర్పించి ఎన్నికల్లో గెలిచారంటూ అతనిపై పోటీ చేసిన సన్నీ ఆరోపించారు.కార్తీక్ ఎన్నిక చెల్లదంటూ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యతో పాటు రాష్ట్ర నాయకత్వానికి భట్టి అనుచరులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్నిక చెల్లదంటూ జిల్లా అధ్యక్షులు లెటర్ కూడా ఇచ్చారు. ఆ లెటర్ తీసుకుని రాష్ట్ర నాయకత్వం దగ్గర తేల్చుకునేందుకు భట్టి వర్గం వచ్చింది. మరోవైపు కార్తీక్ వర్గం కూడా అదే సమయంలో గాంధీభవన్‌కు రావడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అయితే ఇది పెద్ద గొడవేమీ కాదనీ.. శాంతియుతంగా పరిష్కరించుకుంటామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి అన్నారు.

అంతర్గత తనిఖీల తర్వాతే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు పూర్తి చేశామని ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటామని తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సురభి ద్వివేది తెలిపారు. తాజా గొడవతో ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్న గాంధీభవన్ అంటే గొడవలకు కేరాఫ్ అడ్రస్ అనే నానుడిని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మరోసారి నిజం చేశారు.

# కిడ్నీ దందా నడుపుతున్న ఆస్పత్రి సీజ్.. యజమాని అరెస్ట్

హైదరాబాద్, జనవరి 22: నగరంలో కిడ్నీ రాకెట్‌ను నడుపుతున్న అలకనంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. ఆరు నెలల నుంచి కిడ్నీల దందా జరుగుతున్నట్లు అధికారులు తేల్చారు. ఇప్పటికే కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుగుతున్న సమయంలో ఒక మహిళ మృతి చెందింది. అయితే ఈ విషయం బయటకు రాకుండా హాస్పిటల్ యాజమాన్యం నొక్కి పెట్టింది. ఎటువంటి అనుమతులు లేకుండానే హాస్పిటల్ యజమాని సుమంత్ ఆరు నెలల నుంచి ఈ కిడ్నీ దందాను నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో సుమంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమంత్‌కు సహకరించిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యూరాలజిస్టులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హాస్పిటల్ పెట్టినప్పటి నుంచి ఎన్ని కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగాయి అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# రెండువైపులా వేర్వేరు డిజైన్లు, రంగులతో ఇక్కత్ పట్టుచీర..

ప్రపంచవ్యాప్తంగా మగువలు మెచ్చే పట్టు చీరలకు ప్రసిద్ధి పోచంపల్లి. చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీక ఇక్కడి ఈ చీరలు. సృజనాత్మకత, నూతన డిజైన్లతో వస్త్రాల తయారీ ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపానికి నిదర్శనం. రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను నేసి తెలంగాణ చేనేత ఘనతను ఓ కళాకారుడు ఔరా అనిపించాడు.ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపాలు ఖండాంతర ఖ్యాతిని సాధించాయి. ఈ ప్రాంతంలోని నేతన్నలు ఎన్నో చేనేత పురస్కారాలను అందుకున్నారు. తాజాగా ఓ యువ చేనేత కళాకారుడు రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను సృష్టించాడు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన సాయిని భరత్ అనే యువ చేనేత కళాకారుడు అద్భుత కళ రూపాలను రూపొందిస్తున్నాడు. ఎంటెక్ చేసిన సాయిని భరత్ కు చేనేత పై ఎంతో మక్కువ. అంది వస్తున్న టెక్నాలజీ సహాయంతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితం భరత్ మొదటి సారిగా రెండు వేర్వేరు రంగులు, డిజైన్లు కలిగిన ఇక్కత్ దుపట్టాను మగ్గంపై తయారు చేశారు. ఎంతో కళాత్మకంగా దుపట్టాను రూపొందించి నందుకు గాను 2018లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కత్ కీర్తిని ఖండాంతరం చేయాలని రెండున్నర ఏళ్లు కష్టపడి, ఎంతో సృజనాత్మకంగా ఆలోచించి ఒక చీరకు వేర్వేరు డిజైన్లు, రంగులు వచ్చేలా అభివృద్ధి చేశారు. అనంతరం టై అండ్ డై డిజైనింగ్, మగ్గంతో పాటు వీవింగ్‌లో సైతం ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని వినియోగించి 15 రోజులు మగ్గంపై నేసి రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, రంగులు కలిగిన ఉల్టా లేని పట్టు చీరను తయారు చేశారు. దీంతోపాటు కొత్త డిజైన్లతో 3 శాంపిల్ ఇక్కత్ పట్టుచీరలను రూపొందించారు. వీటికి పేటెంట్ కోసం భరత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కత్‌లో సాధ్యం కాని ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. పరిశ్రమకు కొత్త ఇమేజ్ తీసుకొస్తున్న భరత్ ప్రతిభను కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు. పట్టుచీరలే కాకుండా భవిష్యత్తులో ఫర్నిషింగ్ వస్త్రాలనూ రూపొందించనున్నట్లు భరత్ తెలిపారు.

## కుంటుతూనే ఈవెంట్లో సందడి చేసిన రష్మిక..

కన్నడ బ్యూటీ రష్మిక మందన్న ఇప్పుడు ఫుల్ జోష్ మీదున్న సంగతి తెలిసిందే. యానిమల్, పుష్ప 2 హిట్స్ తర్వాత ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ వచ్చాయి. తెలుగుతోపాటు హిందీలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. అయితే కొన్ని రోజుల క్రితం రష్మిక తన జిమ్ లో కసరత్తులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో తన కాలికి గాయమైంది. దీంతో కొన్ని రోజులుగా ఆమె బెడ్ రెస్ట్ తీసుకుంటుంది. దీంతో ఈ బ్యూటీ నటిస్తున్న సినిమాల చిత్రీకరణకు బ్రేక్ పడింది. ఇక ఈరోజు హైదరాబాద్ విమానాశ్రయంలో రష్మిక వీల్ చైర్ లో కనిపించింది. ఇవాళ ముంబయిలో జరిగిన ఛావా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు హాజరైంది ఈ ముద్దుగుమ్మ. తన కాలు సహకరించకున్నప్పటికీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో సందడి చేసింది. ఈ వేడుకకు రష్మిక కుంటుతూ వెళ్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ సందర్భంగా హీరో విక్కీ కౌశల్ ఆమెను చేతపట్టుకుని స్టేజీపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. ఇది చూసిన ఫ్యాన్స్ రష్మిక డెడికేషన్ చూసి ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. విక్కీకౌశల్, రష్మిక ప్రధాన పాత్రలలో తెరకెక్కితున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక నిన్న ఈ సినిమా నుంచి విడుదలైన రష్మిక ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.



తాజాగా ఛావా మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. లక్షణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా రూపొందిస్తున్నారు. ఈ మూవీల శంభాజీ భార్య ఏసుబాయి పాత్రలో రష్మిక నటిస్తుంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## నిప్పులు చెరిగిన టీమిండియా బౌలర్లు.. స్వల్ప స్కోరుకే పరిమితమైన ఇంగ్లాండ్..




ఈడెన్ గార్డెన్ లో జరుగుతున్న ఇండియా %జం% ఇంగ్లాండ్ తొలి %ు%20 లో మొదటి ఇన్నింగ్స్ ముగిసింది. 20 ఓవర్లలో ఇండియా ఇగ్లాండ్ ను 132 పరుగులకే కట్టడి చేసింది. సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం మ్యాచ్లో కీలక నిర్ణయమైంది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 132 పరుగులకే ఆలౌట్ అయ్యింది. రషీద్ 8 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో జోస్ బట్లర్ తప్ప ఆ ఇన్నింగ్స్లో ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. 44 బంతుల్లో 68 పరుగులతో బట్లర్ మాత్రమే ప్రభావం చూపించాడు. కెప్టెన్ బట్లర్, హ్యారీ బ్రూక్తో కలిసి ఓమోస్తరమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. కాని బ్రూక్ అవుట్ అవడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో క్రమం తప్పకుండా వికెట్లు పడ్డాయి. బ్రూక్ 17 పరుగులతో రెండో అత్యధిక స్కోరర్గా నిలిచాడు.ఇంగ్లాండ్ వంటి ప్రమాదకరమైన జట్టును కేవలం 132 పరుగుల సాధారణ లక్ష్యానికి పరిమితం చేస్తూ భారత బౌలర్లు చక్కని ప్రదర్శన చేశారు. టాస్ గెలిచి సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకోగా..అర్ష్‌దీప్ సింగ్ ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్, డకెట్ లను ప్రారంభంలోనే తొలగిస్తూ మ్యాచ్పై భారత ఆధిపత్యానికి పునాదులు వేశాడు. ఈ క్రమంలో, అతను %ు20×%లలో భారతదేశం తరఫున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్గా నిలిచాడు.




అనంతరం, వరుణ్ చక్రవర్తి తన మ్యాజిక్ చూపించి, అదే ఓవర్లో బ్రూక్, లివింగ్స్టోన్‌లను క్లీన్ బౌల్డ్ చేశాడు. జోస్ బట్లర్ పోరాడుతూ అర్ధసెంచరీ చేశాడు, కానీ వరుణ్ తన స్పెల్‌లో మళ్ళీ వచ్చి ఇంగ్లాండ్ కెప్టెన్‌ను కూడా పెవిలియన్‌కు పంపాడు. అక్షర్ పటేల్ తన తొలి ఓవర్లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలింగ్ చేశాడు, కానీ తానూ బౌన్స్‌బ్యాక్ చేసి తన 4 ఓవర్లలో 22/2 గణాంకాలతో ముగించాడు.కెప్టెన్ జోస్ బట్లర్ తన ఫిఫ్టీతో ఇంగ్లండ్ ఆశలను సజీవంగా ఉంచాడు, అయితే వరుణ్ మరోసారి దాడికి ఎగబడుతూ బట్లర్‌ను అవుట్ చేసి కీలకమైన వికెట్ సాధించాడు. అక్షర్ పటేల్ తన మొదటి ఓవర్‌లో 15 పరుగులు ఇచ్చి ఖరీదైన ఆరంభం చేసినా, చివరికి తన 4 ఓవర్లలో 22/2తో మంచి ఫినిష్ చేశాడు. హార్దిక్ పాండ్య కూడా జాకబ్ ని అవుట్ చేసి తన ఖాతాలో ఒక వికెట్ చేర్చుకున్నాడు. హార్దిక్ వేసిన ఆఖరి ఓవర్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది, అయితే అతను జోఫ్రా ఆర్చర్‌ను 12 పరుగుల వద్ద తొలగించాడు. చివరి బంతికి మార్క్ వుడ్ (1) రనౌట్ అయ్యాడు.
మొత్తం చూస్తే, భారత జట్టు ప్రదర్శించిన బౌలింగ్ పూర్తిగా అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు, ఈ లక్ష్యాన్ని సులభంగా ఛేదించే అవకాశాలను వారు పొందగలరు. చూడాలి మరి ఇండియా ఎలా చేసింగ్ చేస్తుందో.

## మునగాకుతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!



మన రోజువారీ ఆకుకూరలో మునగాకు అనేది ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను అందిస్తుంది. తల్లిపాలు పెంచడం నుంచి నెలసరి నొప్పులను తగ్గించడం వరకు ఈ ఆకు కూర మహిళల ఆరోగ్యానికి ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తుంది. గర్భధారణ సమయంలో వచ్చే రక్తహీనత, ప్రోటీన్ లోపం వంటి సమస్యల కోసం మునగాకు కూరను తీసుకోవడం చాలా మంచిది. మునగాకులో ఐరన్, ఇతర పోషకాలతో కూడి ఉండటం వల్ల గర్భిణీ మహిళల అవసరాలను తీర్చడంలో ఇది సహాయపడుతుంది. అలాగే రక్తంలో ఎర్రరక్త కణాలను పెంచడం, రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. నెలసరి నొప్పి ఉన్న సమయంలో మునగాకును పొడి రూపంలో తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. 40 ఏళ్ల పైబడిన మహిళలు వారంలో కనీసం ఒకసారైనా మునగాకుతో చేసిన వంటకాలను తినడం చాలా అవసరం. ఇది ఎముకల బలానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. %ూజూూ% సమస్య ఉన్న మహిళలకు మునగాకులో ఉండే పోషకాలు, ఐరన్, మాగ్నీషియం వంటివి హార్మోన్లను తగ్గించడంలో సహాయపడతాయి. మెనోపాజ్ సమయంలో మహిళలకు కాల్షియం అవసరం చాలా ఉంటుంది. ఇది మునగాకులో అధికంగా ఉంటుంది. మీకు ఇది విన్న వెంటనే ఏదైనా చేసుకోవాలని అనిపిస్తుందా.. మీకోసం మునగాకుతో రుచికరమైన పచ్చడిని తీసుకొచ్చా. ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

## ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ల రేంజ్ సూపర్..



హొండా యాక్టివా ఇ ఎలక్ట్రిక్ స్కూటర్ లో స్వాప్ చేయగలిగిన డ్యూయల్ 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీలు ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జింగ్ తో సుమారు 102 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. కేవలం 7.3 సెకన్లలో సున్నా నుంచి 60 కిలోమీటర్ల వేగం అందుకుంటుంది. రైడర్లు తమకు అవసరమైన విధంగా ఎకాన్, స్టాండర్డ్, స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్ లకు మారవచ్చు. ఈ స్కూటర్ లో 7 అంగుళాల టీఎఫ్ టీ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. హొండా రోడ్ సింక్ డుయో స్మార్ట్ ఫోన్ యాప్ తో అనుసంధానం చేయబడి ఉంటుంది. నావిగేషన్ తో పాటు ఇతర స్మార్ట్ ఫంక్షనాలిటీలను అందజేస్తుంది. హెచ్ స్మార్ట్ కీ సిస్టమ్ తో పాటు పెరల్ సెరినిటీ బ్ల్యూ, మాట్ ఫాగీ సిల్వర్ మెటాలిక్ తదితర ఎంపికల్లో ఐదు రంగుల్లో అందుబాటులో ఉంది. హొండా యాక్టివా ఇ స్కూటర్ ధర రూ. 1.17 లక్షలుగా నిర్ణయించారు. రెండు స్కూటర్లలో టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, అడ్జస్టబుల్ రియర్ సస్పెన్షన్లు ఏర్పాటు చేశారు. యాక్టివా ఇలో ఫ్రంట్ డిస్క్ బ్రేక్ అమర్చితే, క్యూసీ 1 రెండు చివర్లలో డ్రమ్ బ్రేకులున్నాయి. కస్టమర్ల కోసం హొండా కంపెనీ కొన్ని రాయితీలు అందిస్తోంది. ఈ రెండు మోడళ్లకు ఏడాదికి కాంప్లిమెంటరీ రోడ్ సైడ్ అసిస్టెన్స్ తో పాటు మూడేళ్లు, లేదా 50 వేల కిలోమీటర్ల వారంటీ ఇస్తోంది. హొండా కంపెనీకి చెందిన కర్ణాటకలోని నర్సాపుర ప్లాంట్ లో వీటిని తయారు చేస్తున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..